మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



సోమవారం MONDAY 9.10.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+16/12 Pages: 12 +16/12 | సంపుటి (Volume): 13 ॥ సంచిక (Issue): 105 ॥ వెల (Price) రూ.6.50 | దశమి

సోమవారం, సూర్యోదయం: 6-08, సూర్యాస్తమయం: 5-59. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: దశమి పగలు 12-36. నక్షత్రం: ఆశ్లేష తెల్లవారుజామున 5-45 వరకు. వర్జ్యం: సాయంత్రం 5-09 నుంచి సాయంత్రం 6-57 వరకు. రాహుకాలం: ఉదయం 7-37 నుంచి ఉదయం 9-05 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-26 నుంచి పగలు 1-14 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-48 నుంచి పగలు 3-36 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 3-56 నుంచి తెల్లవారుజామున 5-44 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



ప్యాలెస్ కాదు పోలీస్ భవనం

పదేండ్ల ప్రగతికి ఒక ప్రతిబింబం

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రారంభానికి ముస్తాబైన జిల్లా పోలీస్ కార్యాలయం. ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కే తారక రామారావు సోమవారం ఈ కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఫొటో: బండ మోహన్



## ఉద్యోగులకు ఆరోగ్య వరం

+ నాణ్యమైన వైద్యానికి నూతన హెల్త్ స్కీం

### నగదు రహిత చికిత్స కోసం ఎంప్లాయ్ హెల్త్ కేర్ ట్రస్ట్

ఉద్యోగులు, పెన్షనర్లకు నూతన ఎప్లాయిస్ హెల్త్ స్కీమ్ అమలు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించటం హర్షనీయం. ప్రత్యేకంగా ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నందుకు సీఎంకు కృతజ్ఞతలు. ప్రభుత్వ నిర్ణయంతో ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబసభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయి. వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, తమది ఎంప్లాయి ఫ్రెండ్లీ ప్రభుత్వమని సీఎం కేసీఆర్ మరోసారి నిరూపించారు.

–ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు

- ఉద్యోగులు, పెన్షనర్లకు సీఎం కేసీఆర్ తీపికబురు
- జీవో 186 జారీ చేసిన రాష్ట్ర వైద్యారోగ్యశాఖ
- పథకం నిర్వహణకు సీఎస్ నేతృత్వంలో బోర్డు
- సభ్యులుగా అధికారులు, ఉద్యోగులు, పెన్షనర్లు
- ఈ తరహా హెల్త్ స్కీం దేశంలోనే మొదటిసారి
- హర్షం వ్యక్తం చేసిన వైద్యారోగ్యమంత్రి హరీశ్‌రావు
- తమది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని ఉద్ఘాటన
- సీఎం కేసీఆర్‌కు ఉద్యోగులు, పెన్షనర్ల ధన్యవాదాలు
- దసరాకు ముందే లక్షల కుటుంబాల్లో పండుగ

సీఎం కేసీఆర్‌ది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని మరోమారు రుజువైంది. 2014 నుంచి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆశగా ఎదురుచూస్తున్న ఈహెచ్ స్కీంను ప్రకటించిన సీఎం.. లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నింపారు. ఈ పథకం ద్వారా ఉద్యోగులు నాణ్యమైన వైద్య సేవలను ఇష్టం వచ్చిన చోట క్యాష్‌లెస్‌గా పొందొచ్చు.

హైదరాబాద్, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ఉద్యోగులు, పెన్షనర్లకు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు తీపికబురు చెప్పారు. దసరాకు ముందే లక్షల కుటుంబాల్లో పండుగ వాతావరణం తీసుకొచ్చారు. ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత చికిత్స అందించేందుకు ప్రత్యేకంగా 'ఎంప్లాయ్ హెల్త్ కేర్ ట్రస్ట్' (ఈహెచ్‌టీసీ) ఏర్పాటు చేసి నూతన 'ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్'ను (ఈహెచ్ఎస్) అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వైద్యారోగ్యశాఖ జీవో నంబర్ 186ను విడుదల చేసింది. ఈ నిర్ణయంపై ఉద్యోగులు, పెన్షనర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఏడు లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నది. ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రత్యేక ఆరోగ్య పథకం అమలు చేయాలని మొదటి పీఆర్సీ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. పథకం అమలుకు ప్రత్యేక ట్రస్ట్ › 5వ పేజీలో



తమకు టికెట్లు కేటాయించాలని కోరుతూ ఢిల్లీలోని కాంగ్రెస్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఆ పార్టీ విద్యార్థి నాయకులు

## రేవంత్ బేరం ఢిల్లీలో సమరం

- కాంగ్రెస్ పార్టీ వార్‌రూంలో 'అమెరికా' చిచ్చు!
- ఢిల్లీలో వాడీవేడిగా కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ భేటీ
- సమావేశంలో నాయకుల మధ్య మాటల యుద్ధం
- అమెరికా పర్యటనలో 36 మంది ఆశావహుల నుంచి డబ్బులు వసూలు చేశారని రేవంత్‌రెడ్డిపై ఆరోపణ
- పీసీసీ చీఫ్‌పై కమిటీ చైర్మన్ మురళీధరన్ ఆగ్రహం
- ఢిల్లీ కాంగ్రెస్ ఆఫీసు ముందు విద్యార్థి నేతల ధర్నా

› 4

## మోనో్క్రొటోఫాస్‌పై కేంద్రం నిషేధం

మరో మూడు రకాల పురుగు మందులూ బ్యాన్ › 8

## బోర్డు పరీక్షలకు రెండుసార్లు హాజరు కచ్చితం కాదు

10,12 తరగతుల పరీక్షలపై కేంద్ర మంత్రి ప్రధాన్

పిల్లలపై ఒత్తిడి తగ్గించడానికే కొత్త విధానమని వెల్లడి › 7


## తెలంగాణలో తుపాకులు తక్కువే

9,810 మందికే లైసెన్స్

అగ్రస్థానంలో ఉత్తరప్రదేశ్, జమ్ముకశ్మీర్

దక్షిణాదిన టాప్‌లో కర్ణాటక › 5

• నన్ను విడిచి నీవు పోలేవులే!



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుమ్మలూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి అందరి మనసులు దోచుకున్నారు. గ్రామంలోని ఓ ఇంటిముందు గుమ్మంపై కూర్చుని మహిళలతో మాట్లాడుతుండగా జంపుల నర్సమ్మ అనే వృద్ధురాలు అక్కడికి వచ్చింది. చోటులేకపోవడంతో కింద కూర్చునే ప్రయత్నం చేయగా, మంత్రి ఆమెను తన ఒళ్లో కూర్చోబెట్టుకున్నారు.

## గ్రాంటుల్లో వివక్ష

### తొమ్మిదేండ్లుగా తెలంగాణపై కేంద్రం కక్ష

- గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో ఏటేటా వివక్షే
- ఈసారి తొలి 5నెలల్లో ఇచ్చింది 7 శాతమే
- బీజేపీ పాలిత రాష్ట్రాలకు దండిగా నిధులు
- కాంగ్రెస్ రాష్ట్రాలకూ మనకంటే ఎక్కువే
- రాష్ట్రానికి వచ్చినప్పుడు మోదీ ప్రగల్భాలు
- తీరా లెక్కలు చూస్తే అన్నీ బొక్కలే › 5

'తెలంగాణకు తొమ్మిదేండ్లలో లక్షల కోట్లు ఇచ్చాం. రాష్ట్రంలోని అభివృద్ధి అంతా కేంద్రమే చేసింది' అనేక వేదికలపై ప్రధాని మోదీ చెప్పిన మాటలివి. కానీ, అవన్నీ పచ్చి అబద్ధాలేనని మరోసారి రుజువైంది. రాష్ట్రాల్లో వివిధ పథకాల అమలుకు కేంద్రం 'గ్రాంట్ ఇన్ ఎయిడ్' సాయం చేస్తుంది. ఇందులో బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణకే అతితక్కువ నిధులు అందించినట్టు కాగ్ బయటపెట్టింది.

## ఇజ్రాయెల్ యుద్ధంలో 1100 మంది మృతి

- ఇజ్రాయెల్, పాలస్తీనా హమాస్ మిలిటెంట్ల మధ్య పోరు తీవ్రతరం › 7
- ఇజ్రాయెల్‌లో 700 మంది మృతి
- గాజాలో 410మందికి పైగా మరణం
- ఇజ్రాయెల్ నగరాల్లో హమాస్ బీభత్సం
- స్థానికులతో పాటు విదేశీయుల నిర్బంధం
- హమాస్‌కు మద్దతుగా రంగంలోకి లెబనాన్ మిలిటెంట్ సంస్థ హెజ్బొల్లా

## అఫ్గాన్ భూకంపంలో 2000 మంది మృతి

- ఎక్కడ చూసినా శవాల దిబ్బలే.. ఆర్తనాదాలే
- 2 దశాబ్దాలుగా ఎన్నడూ చూడని విపత్తు › 8
- వేల ఇండ్లు ధ్వంసం.. శిథిలాల్లో వందల మంది



## కర్ణాటకలో కాంగ్రెస్ హ్యాండ్సప్!

5 గ్యారెంటీలకు అంతులేని కొర్రీలు

- నెలకు 1600 సంపాదించినా పెన్షన్ కట్
- బ్యాంకులో 10 వేలున్నా పెన్షన్ ఇవ్వరు
- వితంతువులకు ఇచ్చేది నెలకు రూ.600
- నెలకు 10 వేలు సంపాదిస్తే అదీ బంద్
- దివ్యాంగులకు వైకల్యాన్ని బట్టి పెన్షన్
- ఏడున్నర లక్షలమందికి పెన్షన్ నిరాకరణ

గృహలక్ష్మి పథకం మాకు అందటం లేదు. ఆ పథకం కింద ప్రభుత్వం ఇస్తున్నామని చెప్తున్న డబ్బు మాకెందుకు ఇవ్వరు? మీరేమో ఇస్తున్నామని ప్రకటించారు. ఇప్పుడు వచ్చి గృహలక్ష్మి పథకం వస్తున్నదా అని అడుగుతున్నారు. మాకు మాత్రం ఎవ్వరూ ఇవ్వటం లేదు.

-కర్ణాటక సీఎం సిద్ధరామయ్యతో ఆ రాష్ట్ర మహిళలు

హైదరాబాద్, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ): కర్ణాటకలో కాంగ్రెస్ చేతులెత్తేసింది. ఐదు గ్యారెంటీలంటూ ఆర్భాటాలకు పోయిన ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆ పథకాల అమలులో అట్టర్ ఫ్లాప్ అయ్యింది. పథకాల అమలు సాధ్యం కాదని తేలిపోవటంతో అడ్డమైన కొర్రీలు పెడుతూ, అలవికాని నిబంధనలు పెడుతూ లబ్ధిదారులను సగానికి సగం తగ్గించే ఎత్తులు వేసింది. దీంతో కాంగ్రెస్ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు ఎక్కడికి వెళ్లినా ప్రజలు నిలదీస్తున్నారు. ఐదు గ్యారెంటీల వల్ల వేరే పథకాలు, సంక్షేమ కార్యక్రమాలకు పైసా కూడా మిగలటం లేదని నాలుగైదు › 2వ పేజీలో

